వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
గురువారం, 2 మే 2024



## విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం

మక్తల్ మే 01వాయిస్ టుడే ప్రతినిధి: లయన్స్ క్లబ్ సేవా భవనం నందు లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో లయన్స్ క్లబ్ మక్తల్ బీమా ఆధ్వర్యంలో, లయన్ బి.అంబాదాస్ రావు అధ్యక్షతన లయన్ అనుగొండ శ్రీనివాసులు విజన్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ సహకారంతో పదవ ఉచిత మెగా కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. సర్వేంద్రియానం నయనం ప్రధాన%శీ%.. చూపు లేని వారికి ,కంటి పొరలు ఉన్నవారికి కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి లయన్స్ క్లబ్ మక్తల్ భీమ నుంచి కంటి శస్త్ర చికిత్సలు చేయించి ఈ సంవత్సరము ఇప్పటివరకు సుమారు 400 మందికి మక్తల్ నియోజకవర్గం స్థాయిలో చూపుని ప్రసాదించిన ఘనత లయన్స్ క్లప్ ఆఫ్ మక్తల్ బీమా దక్కిందని అధ్యక్షుడు అంబాదాస్ రావు తెలిపారు. బుధవారం నిర్వహించిన శిబిరంలో 120 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించగా.. 50 మందికి కంటి పొరల సమస్యలు ఉన్నట్టుగా గుర్తించి వారిని కంటి ఆపరేషన్ నిమిత్తం మహబూబ్ నగర్ జిల్లా రామ్ రెడ్డి లయన్ హాస్పిటల్ కు ప్రత్యేక వాహనంలో తరలించామని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ మఠం వాదిరాజ్ , కోశాధికారి అంజన్ ప్రసాద్ , జాయింట్ సెక్రటరీ మామిళ్ల పృథ్వీరాజ్, డివి చారి , తదితరులు పాల్గొన్నారు.




## 30తో ముగిసిన 5% ఇంటిపన్ను రాయితీ..!

### జంట కార్పొరేషన్‌లలో రాయితీ ద్వారా భారీ కలెక్షన్..!

వాయిస్ టుడే న్యూస్, ఏప్రిల్ 01 మేడిపల్లి : మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం జంట కార్పొరేషన్ లలో ఏప్రిల్ 30 తో 5% రాయితీ తో ఆస్తి పన్ను కట్టే అవకాశం ముగిసింది. తద్వారా బోడుప్పల్, పీర్జాదిగూడ జంట కార్పొరేషన్ ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొవడం తో కలెక్షన్ భారీగా పెరిగింది. బోడుప్పల్ లో 2024-25 ఆర్థిక సంవత్సరం డిమాండ్ 25 కోట్ల 97 లక్షలు కాగా

ఏప్రిల్ 30 వ తేదీ వరకు 5% రాయితీ ద్వారా చెల్లించిన ఆస్తి పన్ను 6 కోట్ల 7 లక్షలు, కలెక్షన్ 23.37 శాతం గా నమోదు అయ్యింది. పీర్జాదిగూడ లో 5 % రాయితీ లో డిమాండ్ 19 కోట్ల 38 లక్షలకుగాను, 8 కోట్ల 26 లక్షల వసూలు అవ్వగా 11కోట్ల 12 లక్షలు పెండింగ్ లో ఉన్నాయి.. దాదాపు 42.61 % గా వసూలు అయ్యాయి..దింతో ప్రజలు 5 % శాంతం రాయితీని వినియోగించుకున్నారని సిబ్బంది తెలిపారు.



## మే డేస్ఫూర్తితో పోరాటాలు ఉధృతంచేయాలి

### ...... గోవింద్ రాజ్, సీఐటీయూ జిల్లా కో కన్వీనర్

మక్తల్ మే01 వాయిస్ టుడే ప్రతినిధి: మక్తల్ మండల కేంద్రంలో జరిగిన మేడే 138వ ఉత్సవాల సందర్భంగా మున్సిపల్ కార్యాలయం ముందు సిఐటియూ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా కోకన్వీనర్ గోవిందరాజు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ,యజమానులకు కార్మికులను బానిసలుగా మార్చే చట్టాలను అమలు చేయుటకు పూనుకున్నందున ఈ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలని చేయడానికి కార్మికులు అందరూ సిద్ధపడాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లే దేశభక్తులు అంటూ శ్రమజీవులను అవమానం పరుస్తున్న పరిస్థితి ఉంది. ఈరోజు దేశంలో గాని ప్రపంచంలో గాని సంపదకు మూలం శ్రమ అయితే అందుకు భిన్నంగా యజమానులకు వత్తాసు పలికే పద్ధతుల్లో శ్రామికులను ఆగౌరవపరిచే పద్ధతుల్లో నరేంద్ర మోడీ పాలన కొనసాగుతా ఉన్నది. గతంలో పోరాడి సాధించుకున్నటువంటి 44 కార్మిక సంక్షేమ చట్టాలను మార్చి 4 లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మిక హక్కులను కాలరాస్తున్నదని ఇట్లాంటి కార్మిక వ్యతిరేక,ప్రజా వ్యతిరేక పాలకులను ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కర్రెం కృష్ణ,మున్సిపల్ యూనియన్ జిల్లా నాయకులు, మున్సిపల్ యూనియన్ మక్తల్ అధ్యక్షులు సయ్యద్ జాకీర్ హుస్సేన్, ఉపాధ్యక్షులు,గొల్లపల్లి కురుమయ్య ప్రధాన కార్యదర్శి,టి.మూర్తి, జి.వెంకటగిరి,అమర్,బస్సు రవి,షరీఫ్, ఆనంద్ కుమార్, ఆంజనేయులు,పి.రాజు, జి.హనుమంతు,కె. బాలస్వామి, ఎం. బాలరాజు,రాఘవేందర్, శంకరమ్మ, మహేశ్వరమ్మ,జగ్గం రవి, సత్యం గౌడ్,మారెప్ప, పి రామన్న తదితరులు పాల్గొన్నారు.

## తూక్య తాండ హనుమాన్ దేవాలయానికి విరాళం అందించిన చించోడు అభిమన్యు రెడ్డి

మహబూబ్ నగర్ జిల్లా బీ జడ్చర్ల నియోజకవర్గ చించోడ్ అభిమన్యు రెడ్డి నీ హైదరాబాద్ తన నివాసం లో వద్యావత్ రాంచందర్ %ం/శీ% జాత్రియ నాయక్ అద్వర్యం లో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. తుక్యాతాండ ఆంజనేయ స్వామి టెంపుల్ కోసమని అడిగిన వెంటనే తనకు తోచిన ఆర్థిక సహాయం 1,00,000 లక్ష రూపాయలు ఇస్తానని ఒప్పుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాంచందర్ నాయక్, రాందాస్ నాయక్, శ్రీను, సంతోష్, రవీందర్ , హీరు, రవి పాల్గొన్నారు.







# మాజీ మంత్రి వనమా ఇంటికి మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కెసిఆర్

**పుష్పగుచ్ఛమిచ్చి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కి ఘన స్వాగతం పలికిన వనమా రాఘవ**

**మాజీ మంత్రి వనమా ఆతిథ్యాన్ని స్వీకరించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్**

**గో హెడ్ రాఘవ అంటూ భుజం తట్టి వనమా రాఘవను ప్రోత్సహించిన మాజీ ముఖ్యమంత్రి**

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే 1) ఈ యొక్క కార్యక్రమంలో ఎంపీ సంతోష్, మెహబూబాబాద్ ఎంపీ కవిత, జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు ఎమ్మెల్సీ తాత మధుసూదన్ , బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్ జె సి కృష్ణ, ఇంచార్జ్ ఉప్పల వెంకటరమణ, కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఎంపీపీలు మడవి సరస్వతి, బాదవత్ శాంతి, బుక్యా సోనా, బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు, మాజీ సర్పంచులు, మాజీ ఉప సర్పంచులు,నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## దుర్మార్గ పాలన సాగిస్తున్న కాంగ్రెస్ పార్టీ - జీవితంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాదని తలకు మించిన వాగ్దానాలు చేసింది

### మాజీ స్పీకర్ బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి

కామారెడ్డి బ్యూరో మే ఒకటి వాయిస్ టుడే: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ తుడిచి పెట్టుకో పోతుంది అన్న భావన పార్టీలో కలిగిందని, ఆ ఆలోచన తోటి దుర్మార్గపు పాల సాగిస్తుందని కాంగ్రెస్ పార్టీ జీవితంలో తెలంగాణలో పార్టీ అధికారంలో రాదని ని భావించిన పార్టీ తలకు మించిన హామీలను, వాగ్దానాలు చేసిందని మాజీ స్పీకర్ బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని పాత బస్టాండ్ లో, దోమకొండ, బిబిపేట, కార్యకర్తలు ఉద్దేశించి కార్నర్ మీటింగ్ లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత కెసిఆర్ అమోఘమని అన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. తెలంగాణ ఏర్పడ్డాక కామారెడ్డి జిల్లాగా మారిందని, జిల్లా రూపురేఖలే మారిపోయాయి,, రైతుబంధు, రైతు బీమా,, కళ్యాణ లక్ష్మి, కెసిఆర్ కిట్టు, ఇలా చెప్పుకుంటూ పోతే అనేక పథకాలను కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అన్నారు, టిఆర్ఎస్ పార్టీని గెలిపించి అసమర్థపాలం ఓడించాలని ప్రజలను కోరారు. పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ మాట్లాడుతూ నన్ను ఒకసారి ఆశీర్వదించండి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు

మందమర్రి మే 1 (వాయిస్ టుడే) మందమర్రిపట్టణంలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో బుధవారం మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కార్యాలయం ఆవరణలో ఎమ్మెల్యే బాల్క సుమన్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజ పురోగతి లో,సంపద దృష్టిలో ఉన్నత పాత్ర సృష్టిస్తున్న అసంఖ్యాక శ్రామిక కార్మిక జనకోటికి మే డే శుభాకాంక్షలు తెలిపారు. మే 1న అమెరికాలోని చికాగో నగరంలో కార్మికుల హక్కుల కోసం,పని దినాల కోసం, పని గంటల కోసం వివిధ సమస్యల పరిష్కారం కోసం ఆరోజు కార్మికులు చేసినటువంటి పోరాటంలో ఎందరో అమరులయ్యారు. ఆ అమరుల త్యాగాలకు గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా మేడే 1న కార్మిక దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. అందులో భాగంగా ఈ మే డే సందర్భంగా మందమర్రి పట్టణంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో జెండాను ఎదురవడం జరిగిందని అన్నారు. కార్మిక హక్కుల కోసం మొదటి నుంచి పని చేసిన సంఘం బొగ్గు గని కార్మిక సంఘం కృషి చేసిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. గతంలో ఎన్నడూ లేనట్టుగా కార్మికుల కోసం వారసత్వ ఉద్యోగాలను తిరిగి తీసుకురావడం గాని కార్మికుల కోసం ఎన్నో చేసి కార్మికుల పక్షపాతిగా నిలిచిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు.

**రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి కాంగ్రెస్ పార్టీలను ఓడించాలి.**

కేంద్రంలో రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి, కాంగ్రెస్ పార్టీలను వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని బాల్క సుమన్ పిలుపునిచ్చారు. ప్రధాని అదాని, అంబానీల కోసమే కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం దేశ ప్రజల. పొట్ట కొడుతున్నారని ఆరోపించారు. రాబోయే పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎరడమే లక్ష్యంగా లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. అలాగే మే 4న మంచిర్యాల ఐబీ చౌరస్తాలో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ రోడ్ షో విజయవంతం చేయాలని తెలిపారు.

## ట్రాక్టర్ బోల్తా పడి రైతు మృతి



వాయిస్ టుడే ఎడపల్లి,( బోధన్ ) ఎడపల్లి మండలం లోని ఠానాకాలన్ గ్రామ చెరువుకట్ట పై బుదవారం ట్రాక్టర్ బోల్తాపడి( డ్రైవర్ కం ఓనర్) అక్కడి కక్కడే మృతి చెందాడు గ్రామానికి చెందిన మఠంనర్సయ్య(50) అనే వ్యక్తి తన 12 ఎకరాలు కావులు పొలం చేస్తూ స్వంత ట్రాక్టర్ తో దుక్కి దున్న డానికి వెల్లాడు పని ముగించు కొని గ్రామ చెరువు కట్ట వెంట తిరిగి వస్తుండగా ట్రక్టర్ అదుపు తప్పి కట్టకిందికి బోల్తా కొట్టింది నర్సయ్య ట్రక్టర్ తో పాటు కట్ట కింద పడడంతో ట్రాక్టర్ ఆయన పై పడింది దీంతో నర్సయ్య అక్కడికక్కడే మృతి చెందారు మృతుడికి బార్య, కుమార్తె కొడుకు ఉన్నారు జరిగిన సంఘటన పై ఎడపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

## ఎడపల్లి మండలంలో 138వ మేడే దినోత్సవ



వాయిస్ టుడే బోధన్ : ఎడపల్లి మండల పరిధిలోని బుధవారం ఎడపల్లి గ్రామంలో అంబం జమ్లం పోచారంల్లోఎర్ర జెండా ఎగరవేయడం జరిగింది ఇందులో అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్ముల గంగాధర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా పాలిస్తున్న నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం వాగ్దానాలను తుంగలో తొక్కి సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఉపాధి కల్పన విదేశాల నుంచి 75 లక్షల కోట్ల నల్లధనాన్ని రప్పించి ప్రతి ఒక్కరి బ్యాంకు ఖాతాలో 15 లక్షల రూపాయలు ప్రతి కుటుంబానికి పక్క ఇల్లు వైద్యం హామీలను గుర్తించింది భారతదేశంలో 50 శాతానికి పైగా వ్యవసాయ నా జీవిస్తున్న ప్రజలు నడ్డి విరిచే రైతు వ్యతిరేక 3 చట్టాలను తెచ్చారు మొత్తం భూమి మొత్తం సంపద కార్పేట్ల వంశమయ్యి చట్టాలు రైతాంగం 13 నెలలు ఢిల్లీ సరిహద్దుల్లో పోరాడి 750 మందిని కోల్పోయారు రైతులకు మద్దతు రామి ఇచ్చినప్పటికీ బిజెపి ప్రభుత్వం నెరవేరలేదు ఇప్పుడు దేశంలో 18వ పార్లమెంటు ఎన్నికలు జరుగుతున్నాయి సిపిఐ ఎంఎల్ మాస్ ప్రజాపంద పార్టీ పిలుపునిస్తుంది బిజెపిని ఓడించాలి సంఘాన్ని కాపాడాలి ఇందులో శ్రీపతి మల్లేష్ హనుమాన్లు నారాయణ దర్శన్ సుదర్శన్ కొండ లక్ష్మణ్ పోశెట్టి ఎర్రన్న భూమయ్య ఎల్లయ్య పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో ఐటీ దాడులు

సంగారెడ్డి టౌన్, మే1: సంగారెడ్డి మునిసిపల్ వైస్ చైర్‌పర్సన్ లత విజయేందర్‌రెడ్డి ఇంటితోపాటు మరికొందరు బీఆర్ఎస్ నాయకుల ఇళ్లల్లో బుధవారం రాత్రి ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు. అయితే, ఈ సోదాల్లో లత విజయేందర్‌రెడ్డి ఇంట్లో సుమారు రూ.70 లక్షలు దొరికినట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ విషయమై ఎమ్మెల్యే చింత ప్రభాకర్ విలేకర్లతో మాట్లాడుతూ... బీజేపీతో కలిస్తే జోడీ లే కుంటే ఈడీ, ఐటీ దాడులని అన్నారు. బీఆర్ఎస్ లోక్‌సభ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకనే తమ నాయకులపై బీజేపీ ఐటీ దాడులు చేయిస్తోందని ఆరోపించారు.